www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

SCAN ME

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 11 | ఆదివారం | 15, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి

- గద్దరన్న అంటే ఒక విప్లవం. ఒక వేగుచుక్క
- తెలంగాణఅభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి
- ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తాం
- ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది మీ అభివృద్ధి కోసమే
- మీకు ఏం కావాలో నాకు చెప్పండి
- ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది
- తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,14 జూన్ (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964 లో నంది అవార్డులు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకుంది. ఆ అనవాయితీ ఉమ్మడిరాష్ట్రంలో కొనసాగింది. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళగద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నాం. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది మీ అభివృద్ధి కోసమే. మీకు ఏం కావాలో నాకు చెప్పండి.. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా. ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తా.

ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తాం. 2047 విజన్ డాక్యుమెంట్ లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుంది. 2047 నాటికి రాష్ట్ర ఎకానమీని 3 మిలియన్ డాలర్లకు చేరుస్తాం.

గద్దరన్న అంటే ఒక విప్లవం. ఒక వేగుచుక్క. గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి. ఆ స్ఫూర్తితోనే మేం పోరాటాలు చేశాం. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా. తెలంగాణఅభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుంది అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

తొలి పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర కి అందించారు. పైడి జైరాజ్ గురించి పుస్తకాన్ని సైతం ఆయన రచించారు. మణిరత్నం, సుహాసిని, మురళీ మోహన్, జయసుధ, జయప్రద, అల్లు అర్జున్, నందమూరి బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, రీతూ వర్మ, నివేదా థామస్, అనన్య నాగళ్ల తదితరులు పాల్గొన్నారు.

### ఐ లవ్ యూ సుకుమార్: అల్లు అర్జున్

ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ.. " అందరికీ నమస్కారం. నాకు ఈ ప్రతిష్టాత్మకమైన తెలంగాణ గద్దర్ అవార్డును అందించినం దుకు సీఎం రేవంత్ రెడ్డి, కోమిటిరెడ్డి వెంకట రెడ్డికి ధన్యవాదాలు. సుకుమార్ లేనిదే ఇదంతా జరిగేది కాదు. ఐ లవ్ యూ సుకుమార్.

ఈ అవార్డు నిజంగా సుకుమార్ విజన్. ఈ సినిమా కోసం పనిచేసిన వారందరికీ థ్యాంక్స్.

స్పెషల్ థ్యాంక్స్ రాజమౌళికి చెప్పాలి. ఆయనే కనుక పుష్ప 1 ను హిందీలో రిలీజ్ చేయమని చెప్పకపోయి ఉంటే ఇదంతా ఉండేది కాదు. మీకు థ్యాంక్స్ చెప్పడానికి ఇలాంటి వేడుక కోసమే వెతుకుతున్నాను. ఇది నాకు చాలా స్పెషల్ అవార్డ్. ఎందుకంటే పుష్ప 2 గెలిచిన మొదటి అవార్డు ఇది. ఈ అవార్డును నా ఫ్యాన్స్ కు డెడికేట్ చేస్తున్నాను. నన్ను ఇంతలా సపోర్ట్ చేసి, ప్రేమ చూపిస్తున్నందుకు అభిమానులకు థ్యాంక్స్. మిగతా 2లో..

## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,జూన్14(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘ టనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో మిగతా 2లో..

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

- నేటి నుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన



**న్యూఢిల్లీ,జూన్14(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్‌లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, మిగతా 2లో..

## బనకచర్ల-గోదావరి పి.ఎఫ్.ఆర్‌ను తిరస్కరించండి

- నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది?
- డి.పి.ఆర్ నిలువరించండి
- టెండర్లు తక్షణమే నిలిపివేయాలి
- కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ కు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,14 జూన్ (వార్త వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ-ఫీజుబిలిటి రిపోర్ట్ (పి.ఎఫ్.ఆర్)ను తక్షణమే తిరస్కరించాల్సిందిగా తెలంగాణా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ ను అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను నిలువరించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు మిగతా 2లో..



## గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ

- గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరు?
- మీ దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా రేవంత్?
- నిధులు, నదులు రెండు ఆంధ్రకే
- 2 TMC బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర మీద బాబు పోరాటం చేశారు
- 200 TMC ల బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి ?
- చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోండి.
- "బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడి- కాంగ్రెస్ మౌనం" అంశంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించిన హరీష్ రావు

**హైదరాబాద్,14 జూన్ (వార్త వేదిక సూర్య):** కృష్ణా జలాల్లో జలదోపిడి జరిగినట్లు, గోదావరి జలాలను బనక చర్ల ద్వారా ఏపీ దోపిడి చేస్తున్నది. మిగతా 2లో..

## ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారు

- సామాజిక తెలంగాణను సాధనకు విద్యార్థులు నడుం బిగించాలి
- సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థిలోకం కదిలి రావాలి
- రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తెలంగాణ జాగృతిలో చేరిన విద్యార్థి నాయకులు



**హైదరాబాద్,14 జూన్ (వార్త వేదిక సూర్య):** సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలని, ఈ లక్ష్య సాధనకు విద్యార్థిలోకం కదలిరావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత... అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని అన్నారు. బీజేవైఎం నాయకుడు సాయినాథ్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులు, విద్యార్థులు శనివారం నాడు పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య నాయకులు వర్షిత్ పెద్దరాజుల, సందీప్ దాసోజు, రాధశ్రీ, వైష్ణవి, శంకర్ గౌడ్ నాయకత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగానే స్థానిక సంస్థల ఎన్నికలను మిగతా 2లో..



## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

- త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

**హైదరాబాద్,జూన్14(వార్త వేదిక సూర్య):** తెలంగాణ మంత్రి వర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు మిగతా 2లో..

## మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్

- నలుగురు మావోల మృతి



**భోపాల్,జూన్14(వార్త వేదిక సూర్య):** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్ కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మిగతా 2లో..

## రాహుల్.. బీసీని సీఎంగా ఎందుకు నియమించలేదు?

- రాహుల్‌కి సామాజిక న్యాయం గురించి మాట్లాడే చిత్తశుద్ధి ఉందా?
- కర్ణాటకలో ఇప్పటివరకు కులగణన నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు?
- ఒక్కసారి అయినా బీసీని ముఖ్యమంత్రిగా చేసిందా?
- ఒక్క బీసీని ఉపముఖ్యమంత్రిగా కూడా చేయలేకపోయింది
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,717 మంది ఎంపీటీసీల పదవీకాలం 2024 మే నెలలో ముగి సింది. ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదు. 538 మంది జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తై ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-A, 243-U, 243-ZA పరిధిలో ఉన్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ మిగతా 2లో..

## త్వరలో ఈబీసి కార్పొరేషన్ : ముఖ్యమంత్రి హామీ

- ఈ బీసీ అభివృద్ధికి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డితో ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి భేటీ



**హైదరాబాద్,14 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ఈబీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈబీసీల అభివృద్ధికి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి సీఎంను కోరారు. ఈబీసీ జాతీయ అధ్యక్షులు, అగ్రకులాల నిరుపేదల సంఘాల జేఏసీ చైర్మన్ వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తెలంగాణలో ఈబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రవీందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం ఈబీసీల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇతర పేదల మాదిరిగానే అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అగ్రవర్ణాలలోని నిరుపేదలకు వర్తింపజేయాలని రవీందర్ రెడ్డి తన వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి త్వరలో ఈబీసి కార్పొరేషన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ

మొదటి పేజీ తరువాయి..

సీఎం రేవంత్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మౌనంగా ఉంటున్నారు. కేటీఆర్ మీద, బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడంలో బిజి ఉన్నారు. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్ మీద దృష్టి లేదు. రాష్ట్ర ప్రయోజనాలు పదవుల కోసం తాకట్టు పెడుతున్నారు. ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే మీ మౌనం వెనుక ఉన్న కారణం? గోదావరి బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదు? కృష్ణా నీళ్ళు తాత్కాలిక ఒప్పందానికి మించి ఏపీ తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడరు. గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరు? నిధులు, నదులు రెండు ఆంధ్రకే. 8 మంది బిజెపి ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా నిధుల్లో, నదుల్లో అన్యాయం జరిగినా మాట్లాడరు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి నోరు మెదపడం లేదు. 2 TMC బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర మీద చంద్రబాబు పెద్ద పోరాటం చేశారు. మరి నేడు 200 TMCల బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి.

రేవంత్ రెడ్డి ఎందుకు ఒక్క మాట మాట్లాడటం లేదు. మీ దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా రేవంత్? తెలంగాణ కంటే పది రెట్ల నిధులు ఆంధ్రకి ఇచ్చినమని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పాడు.

కేంద్రంలో పరపతితో చంద్రబాబు పై నుండి కాకుండా పోలవరం నుండి నీళ్ళు మళ్ళించి, కేంద్రం నుండి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకున్నది.

అయినా రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి, నష్టం పూర్తిగా జరగకముందే గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకావాలి అని డిమాండ్ చేస్తున్నాం.

ఏ రకమైన పోరాటంలోనైనా బిఆర్ఎస్ కలిసి వస్తుంది. అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే సహకరిస్తాం. మీరు ముందుకు రాకపోతే బిఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటానికి, న్యాయపోరాటానికి శ్రీకారం చుడుతుంది. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టకు. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు బంద్ చేయి. చరిత్ర హీనుడిగా మిగిలిపోకు. బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు మౌనం వీడండి. చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోండి.

## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ-వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్ఠతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

**న్యూఢిల్లీ,జూన్14(వార్త వేదిక సూర్య):** విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది.

# రాహుల్.. బీసీని సీఎంగా ఎందుకు నియమించలేదు?

మొదటి పేజీ తరువాయి..

బాధ్యత మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగు తోంది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి లోకల్ బాడీలకు అభివృద్ధి నిధులు ప్రధానంగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా వస్తాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది. అంతేకాక, గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కూడా ఎన్నికల నిర్వహణ లేకపోవడం వల్ల విడుదల కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.

ఎన్నికల్లో రిజర్వేషన్ నిష్పత్తి నిర్ణయించే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆ ప్రక్రియను అమలు చేస్తుంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉండాలన్న దానిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వడంలో విఫలమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గొప్పగా మాటలు చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.కానీ ఆ హామీలు ఎటూ తీరకపోవడం, ఎన్నికలు జరగకపోవడం వల్ల అభివృద్ధి నిధులు నిలిచిపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చూపిస్తున్నాయి. అందువల్ల తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, రాష్ట్రం నష్టపోకుండా చూడాలి.

ఆర్టికల్ 243 (U), 243 (Z), 243 (A) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హక్కు, బాధ్యత. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేదు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తే, రాష్ట్రంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల ఆ నిధులు పూర్తిగా వినియోగం కావడం లేదు.

రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎంత ఉండాలో నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే. అయితే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలన్నది ఇంకా అమలు రూపం దాల్చలేదు. బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటే 'ట్రిపుల్ టెస్ట్' ప్రకారం ు (1) కులగణన, (2) బీసీ కమిషన్, (3) డెడికేటెడ్ కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలు చేసి, పబ్లిక్‌కు వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూడటం తప్పుదారి పట్టించే చర్య. ఇప్పటికైనా రాష్ట్రంలో బీసీ కులాల గణాంకాలను ప్రచురించాలని, రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

ఈ పరిస్థితుల్లో, ప్రతి రోజూ ఒక మంత్రి "ఇప్పుడు జరుగుతాయి", "తొందర్లో ఉంటాయి", "సంక్రాంతికి జరుగుతాయి" వంటి ప్రకటనలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి రోజులు రాబోతున్నాయి, తెలంగాణ ప్రజలకు శుభవార్త రాబోతోంది అంటూ చెవిలో పూలు పెడుతున్నారు. కానీ వాస్తవంగా ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం లేదనే సంగతి స్పష్టమవుతోంది.

అసలు సామాజిక న్యాయం గురించి మాట్లాడే రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉందా? రాహుల్ గాంధీ నిత్యం కులగణన గురించి మాట్లాడుతారు. కానీ అదే కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో 3 సంవత్సరాల క్రితమే కులగణన పూర్తయింది. ఇప్పటివరకు ఆ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు? కులగణన సరిగ్గా చేయలేకపోయాం, మళ్ళీ మొదలుపెడతాం అని చెబుతుండటమంటే.. మళ్ళీ ఎన్నికల సమయం వచ్చేంతవరకూ ప్రాసెస్‌ను లాగేస్తారా? ఇది ప్రజల్ని మోసం చేయడమే.

గత 60 ఏళ్లలో దాదాపు 50 ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఒక్కసారి అయినా బీసీని ముఖ్యమంత్రిగా చేసిందా? తెలంగాణలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క బీసీని ఉపముఖ్యమంత్రిగా కూడా చేయలేకపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ మంత్రివర్గంలో 14 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే బీసీలు. అదే కేంద్ర మంత్రివర్గంలో 60% మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే. బిజెపి దేశంలో మొదటి సారి ఓ బీసీని ప్రధానిగా చేసింది. కానీ కాంగ్రెస్ చరిత్రలో అసలు సామాజిక న్యాయానికి చోటే లేదు. కాంగ్రెస్ పార్టీకి కులగణన ప్రక్రియ ఒక రాజకీయ ఆయుధంగా మారింది. హిందూ సమాజాన్ని చీల్చి, ఓట్ల కోసమే ఈ కులగణన నాటకం. రాహుల్ గాంధీ ఏదైనా మాట్లాడితే, అదే మాటలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిరోజూ పునరావృతం చేస్తున్నారు. కానీ అనుసరించాల్సిన చర్యలు మాత్రం కనిపించడం లేదు.

ప్రతిరోజూ ప్రజలకు తీపి కబురు అన్న పేరుతో పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాల అమలు మాత్రం లేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఇచ్చింది తక్కువే. మూడు పంటల కాలానికి దాదాపు రూ. 33,750 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం రూ.3,000 కోట్లలోపే.

రైతు కూలీలకు వాగ్దానం చేసిన రూ.12,000 కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు. కౌలు రైతులపై చట్టం లేదు, సర్వే లేదు. సుమారు 30-35 లక్షల మంది కవులు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. వారికి బోనస్ లేదా కనీస హక్కులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. వరదలు లేదా వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం స్పందించట్లేదు.

ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే అంటూ మంత్రులే వ్యాఖ్యలు చేస్తుండటం దుర్మార్గం. ఇది ప్రజా నిధులను పార్టీ వినియోగానికి మళ్ళించడమే. 18 నెలల తర్వాత కూడా ప్రభుత్వం "శాంపుల్ గవర్నమెంట్" స్థాయిలో ఉంది. మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ, అధిష్టానానికి సంచులు పంపడంపైనే దృష్టి పెట్టారు.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వం నెరవేర్చిన హామీల విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో కులాల సర్వే ఫలితాలను బహిర్గతం చేయాలి.

## గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి ఒక కొత్త ఆలోచన చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ప్రతి ఏడాది ఈ వేడుక జరగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్. జై తెలంగాణ"

### గద్దర్ అవార్డ్స్ విజేతలు వీరే..

ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డు: వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గేయ రచయిత అవార్డు: చంద్రబోస్ ( రాజు యాదవ్ )
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ అవార్డు: అర్చన రావు, అజయ్ కుమార్ (కల్కి 2898 AD)
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు: నల్లా శ్రీను ( రజాకార్ )
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డు: విశ్వనాథ్ రెడ్డి(గామి)
ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ అవార్డు : అధ్నితిన్ జిహాన్ చౌదరి( కల్కి 2898 AD)
ఉత్తమ ఎడిటర్ అవార్డు : నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
ఉత్తమ కథా రచయిత అవార్డు : శివ పాలమడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి )
ఉత్తమ కొరియోగ్రఫర్ అవార్డు: గణేష్ ఆచార్య (దేవర)
ఉత్తమ కమెడియన్ అవార్డు: సత్య , వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ అవార్డు: చంద్రశేఖర్ రాథోడ్ ( గ్యాంగ్ స్టార్ )
ఉత్తమ ఫిమేల్ ప్లే బ్యాక్ సింగర్ అవార్డు :శ్రేయ ఘోషల్ ( పుష్ప 2 .. సూసేకి సాంగ్ )
ఉత్తమ మేల్ ప్లే బ్యాక్ సింగర్ అవార్డు : సిద్ శ్రీరామ్ ( ఊరి పేరు భైరవ కోన.. నిజమేనే చెప్తున్నా సాంగ్ )
ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్ అవార్డు: భీమ్స్ సిసిరోలియో( రజాకార్ )
ఉత్తమ ఫిమేల్ సపోర్టింగ్ అవార్డు: శరణ్య ప్రదీప్ ( అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ )
ఉత్తమ మేల్ సపోర్టింగ్ అవార్డు : %జీ% సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ బాలల చిత్రం అవార్డు: 35 చిన్న కథ కాదు
ఉత్తమ ప్రజాదరణ చిత్రం అవార్డు: ఆయ్
ఉత్తమ ఫ్యూచర్ ఫిల్మ్ అవార్డు: కమిటీ కుర్రాళ్లు
ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డు: అరుణ్ దేవ్( 35 చిన్న కథ కాదు), హారిక(మెర్సీ కిల్లింగ్)
ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ ఆన్ హిస్టరీ అవార్డు: రజాకార్
ఉత్తమ జ్యూరీ అవార్డు : దుల్కర్ సల్మాన్ ( లక్కీ భాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు: పొట్టేలు (అనన్య నాగళ్ల )
స్పెషల్ జ్యూరీ అవార్డు: క ( సుజీత్, సందీప్ )
స్పెషల్ జ్యూరీ అవార్డు : రాజు యాదవ్ (రాజేష్ కళ్లేపల్లి)
జ్యూరీ స్పెషల్ మెన్షన్ అవార్డు: ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా ర్యాప్ సాంగ్ )
ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ డెబ్యూ అవార్డు: కమిటీ కుర్రాళ్లు
ఉత్తమ తృతీయ ఫీచర్ ఫిల్మ్ అవార్డు: లక్కీ భాస్కర్
ఉత్తమ ద్వితీయ ఫీచర్ ఫిల్మ్ అవార్డు: పొట్టెల్
ఉత్తమ చిత్రం అవార్డు: కల్కి 2898 %ూణ
ఉత్తమ దర్శకుడు అవార్డు: నాగ అశ్విన్ (కల్కి 2898 %ూణ)
ఉత్తమ నటి అవార్డు: నివేదా థామస్( 35 చిన్న కథ కాదు)
ఉత్తమ నటుడు అవార్డు : అల్లు అర్జున్ (పుష్ప 2)
ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ అవార్డు: మణిరత్నం
కాంతారావు ఫిల్మ్ అవార్డు : విజయ్ దేవరకొండ
BN రెడ్డి ఫిల్మ్ అవార్డు : సుకుమార్
నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
రఘుపతి వెంకయ్య అవార్డు : యండమూరి వీరేంద్ర నాథ్

# బనకచర్ల-గోదావరి పి.ఎఫ్.ఆర్‌ను తిరస్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ లేఖ రాశారు.

1980లో గోదావరి జలాల ఒప్పందాన్నీ ఉల్లంఘించినట్లు అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడం తో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణా కు దక్కాల్సిన గోదావరి నది వాటా హక్కును ప్రత్యక్షంగా ధిక్కరించడం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సంవత్సరం జూన్ 2 న నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖా అదనపు కార్యదర్శి సజ్జన్ యాదవ్ చేసిన సూచన ఇందుకు అద్దం పడుతోందన్నారు. అప్పటికే పిఎఫ్ఆర్ ఆమోదించినట్లు భావించాల్సి వచ్చిందన్నారు. ఇందుకు సంబంధించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించడం అంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించి నట్లు అవుతుందా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబాటు తనాన్ని అడ్డు పెట్టుకుని, ప్రాజెక్ట్ కోసం కేంద్రాన్ని నిధుల కోసం వత్తిడి చేసిన అంశాన్ని జనవరి 22,2025 న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ తో పాటు ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ కు లేఖ రాసిన సందర్భన్నీ ఆయన ప్రస్తావించారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు కోసం 2024, నవంబర్ 15 న,డిసెంబర్ 29 న కేంద్రప్రభుత్వాన్ని ఆశ్రయించారన్నారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం 80,113 కోట్లు కాగా గోదావరి నుండి కృష్ణా వరకు 13,511 కోట్లు అవుతుందని, కృష్ణా నుండి బొల్లపల్లి రిజర్వాయర్ కు 28,560 కోట్లు ఖర్చు అవుతుందని ఆయన ఆ లేఖలో వివరించారు. అదే విధంగా బోల్లపల్లి నుండి బనకచర్ల హెడ్ రెగ్యులెటరీకి 38,041 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కేంద్ర జలవనరుల కమిషన్ తో పాటు గోదావరి-కృష్ణా నది బోర్డులు 9 ఏపేక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగిందని ఆయన మండిపడ్డారు.

జీ. డబ్ల్యూ.డి.టి అవార్డు ప్రకారం చూసినా 1,486 టి.యం.సి లలో 968 టి.యం.సి లు తెలంగాణా కు కేటాయించ బడ్డాయని, ఈ నీటి వాటలలో తెలంగాణా కేటాయింపులకై కేంద్ర జల వనరుల సంఘం,గోదావరి నది మేనేజ్మెంట్ బోర్డు ఆమోదం కోసం వేచి చూస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టుల ను ఎలా ప్రతిపాదిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఆంధ్రప్రదేశ్ కు ఎక్కడిదని ఆయన నిలదీశారు. వాస్తవానికి గోదావరి నది జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ ప్రకారం వరద నీరు అనే ప్రస్తావన లేనే లేదని, ఉంటే గింటే నది సరిహద్దుల్లో ఉండే రాష్ట్రాలకు సరి సమాన హక్కు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ఇచ్చిన లేఖలో సైతం ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలు మాకు అందలేదు అని రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఉటంకించారు. కేంద్ర జలవనరుల సంఘము మార్గదర్శకాలు ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతర్ రాష్ట్ర ఒప్పందాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసు కుంటామన్నారు.అయితే అదే సమయంలో కేంద్రం తీసుకునే నిర్ణయాలు తెలంగాణా ప్రాంతాన్ని గందరగోళంలోకి నెట్టి వేస్తున్నాయని నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ అంశంపై జోక్యం చేసుకుని టెండర్ల ప్రక్రియను నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు.

అదే జరిగితే తెలంగాణ రాష్ట్రం పై జరిగిన దాడి గా పరిగణించడంతో పాటు న్యాయబద్దంగా జరగాల్సిన నీటి కేటాయింపులకు భగ్నం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలన్న ఆలోచన సరికాదని సూచించారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తేల్చిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేయాలని ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు.

కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని, కానీ సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసిందని, అందులో ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం లేరని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతోందని తెలిపారు.

రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారని విమర్శించారు. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని, చేస్తున్న జాబ్ లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని విమర్శించారు.

కనీసం మంత్రివర్గాన్ని కూర్పు కూడా చేసుకోవడం ముఖ్యమంత్రికి చేతకావడం లేదని, ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.

## మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.

ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్య ప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు-ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్14(వార్త వేదిక సూర్య):** ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183







## 100 రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కల్పించిన కమిషనర్ శరత్ చంద్ర

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ %డ% డైరెక్టర్ ఆదేశించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా, బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది. శుక్రవారం ఉదయం 6:00 గంటలకు, కమిషనర్ బి.శరత్ చంద్ర 8వ డివి జన్‌లోని శ్రీనివాస కాలనీ నివాసితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను వేరు చేయడం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమంలో వివరించారు. అనంతరం, కమిషనర్ శరత్ చంద్ర 19వ డివిజన్‌లోని సెయింట్ మైఖేల్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ శుభ్రపరిచే ప్రక్రియను పరిశీలించారు.

ఈ కార్యక్రమాలలో ఎల్/సి ఎస్.ఐ. జి. వెంకట్ రెడ్డితో పాటు శానిటరీ జవాన్లు సురేష్, శ్రీధర్, మరియు రాము పాల్గొన్నారు.

## టీ.పి.సి.సి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సానం శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సత్కారం

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సానం శ్రీనివాస్ గౌడ్‌ను రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ప్రతినిధులు శనివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్



లోని గణేష్‌నగర్‌లో గల ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ సర్కిల్ నేతలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సానం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పార్టీపై తనకున్న నమ్మకంతో, నాయకత్వం తనకు అప్పగించిన ఈ బాధ్యతను న్యాయంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మన్న రవికుమార్, నాయకులు బొల్ల వెంకటేష్, పి. సురేష్, ప్రత్యూష్, భరత్ కుమార్ తదితరులు పాల్గొని సానం శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి పాలకమండలి

**ఎల్ బి నగర్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్, ధర్మకర్తలు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు దేవాలయ వేద పండితులు తమ ఆశీర్వాదాన్ని అందించారు. దేవాలయానికి వచ్చి దర్శించుకోవాలని సీఎంను ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఈదులకంటి



సత్యనారాయణరెడ్డి, ఆలయ ఈవో లావణ్య, ఆలయ ధర్మకర్తలు దుర్గారెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, తోకటి కిరణ్, గోపాల్ రెడ్డి, ఓరుగంటి నరేష్, కంచర్ల కవిత, విష్ణువర్ధన్ రెడ్డి, పూల నాగరాజు, బండిగారి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, ఆలయ మాజీ చైర్మన్లు ఈశ్వరమ్మ యాదవ్, నల్ల రఘుమారెడ్డి, డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండు శ్రీనివాస్ తదితరులున్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక పోస్టుల భర్తీకి ఆహ్వానం

**ఎల్ బి నగర్, జూన్ 14 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ ,రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాలుర, బాలికల పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు జోన్ 6 జోనల్ అధికారిణి నిర్మల తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 18న చైతన్యపురిలోని మెట్రో పిల్లర్ నెంబర్ 1570 దగ్గరలో గల సరూర్ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో రిజిస్ట్రేషన్, డెమోకు హాజరుకావాలని ఆమె సూచించారు. ఉదయం 8గంటలకు రిజిస్ట్రేషన్, 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత సబ్జెక్టులో డెమో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్, హిందీ, గణితం, ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, సాంఘికశాస్త్రం, లైబ్రేరియన్, హెల్త్ సూపర్వైజర్, ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌తో పాటు కళాశాలకు సంబంధించి గణితం, బోటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్ సబ్జెక్టులకు రిజిస్ట్రేషన్, డెమోలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె సూచించారు.




## సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో
# 'గుడ్ మార్నింగ్ మణికొండ' 100 రోజుల వేడుక

### - మున్సిపల్ వైఫల్యాలపై నిప్పులు

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు చేపట్టిన 'గుడ్ మార్నింగ్ మణికొండ' కార్యక్రమం శనివారం విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ది సెలబ్రేషన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రాజేందర్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీతారాం ధూళిపాళ తమ సందేశంలో, మార్చి 3, 2025న ప్రారంభమైన 'గుడ్ మార్నింగ్ మణికొండ' కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా మణికొండలో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలోని మున్సిపల్ కౌన్సిల్ అనేక ముఖ్యమైన పౌర సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ధూళిపాళ విమర్శించారు. ప్రజలతో జరిగిన సంభాషణల్లో 95 శాతం మంది సానుకూలంగా స్పందించి తమ ప్రయత్నాలను అభినందించారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఎత్తి చూపిన ప్రధానాంశాలు: అంబేద్కర్ భవన్ నిర్మాణం: 2019లో ?45 లక్షల బడ్జెట్‌తో శంకుస్థాపన చేసిన అంబేద్కర్ భవన్ నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేకపోవడం భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయిన ఈ సంవత్సరంలో బాబాసాహెబ్‌కు అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. శ్మశాన వాటికకు దారి ఆక్రమణ పుప్పాలగూడ గ్రామం నుండి శ్మశాన వాటికకు వెళ్లే పాత రోడ్డును ఒక బిల్డర్ ఆక్రమించుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

కాలిస్థలాల పరిరక్షణ మారుతీనగర్, వెంకటేశ్వర కాలనీ, తిరుమల హిల్స్, పంచవటి కాలనీ వంటి ప్రాంతాల్లో కాలిస్థలాలను పరిరక్షించడంలో మున్సిపాలిటీ విఫలమైందని, తిరుమల హిల్స్‌లో హైడ్రా అధికారులను సంప్రదించిన తర్వాతే కొంత స్థలం రికవరీ చేయగలిగారని తెలిపారు. రోడ్ల సమస్యలు: హై టెన్షన్ వైర్ లైన్ల కింద వెంకటేశ్వర కాలనీ రోడ్డు, ట్రయల్స్ వద్ద హై టెన్షన్ వైర్ లైన్ల కింద బాక్స్ డ్రైన్ కమ్ రోడ్డుపై ఎటువంటి చర్యలు లేవని, గత సంవత్సరం వరకు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో రోడ్డు మరమ్మత్తులు, రోడ్ల వెడల్పు పనులపై కూడా చర్యలు లేవని ఆరోపించారు. పరిశుభ్రత కార్మికుల సమస్యలు పరిశుభ్రత కార్మికుల జీతాలు, ఉద్యోగుల సంఖ్య, జీవన ప్రమాణాలు పెంచే దిశగా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇతర సమస్యలు వీధి శునకాలకు ఆశ్రయం కల్పించే హెూం ఏర్పాటు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, విద్యుత్ సరఫరాకు ఉన్న డిమాండ్‌ను ప్రాజెక్ట్ చేయడంలో వైఫల్యం, పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు, స్ట్రీట్ వెండర్ల చట్టం 2014 అమలులో పురోగతి లేకపోవడం, రెడీ మిక్స్ కాంక్రీట్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల అమలు, ట్రక్కుల రాకపోకల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణలో వైఫల్యం వంటి అనేక సమస్యలను బీఆర్ఎస్ నేతలు ప్రస్తావించారు. ఈ కార్యక్రమం అనంతరం సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంస్థాగత ఖాళీలను భర్తీ చేశారు.

# అటవి సంపద పెంచడమే లక్ష్యంగా మొక్కలు నాటాలి

### - బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి

**మొయినాబాద్ మున్సిపాలిటీ, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** కనుమరుగైతున్న ఆడవులను సృష్టించి అడవితల్లిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యత తీసుకోవాలని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. తల్లికి వందనం కార్యక్రమంలో బాగంగా మొయినాబాద్ పురపాలక పరిధిలోని చిలుకూరు, హిమాయత్ నగర్, ఎనికేపల్లి గ్రామాల్లో శనివారం బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు ఉండడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని.. రైతులు ఎంతో ఆశలతో పండించే పంటలకు అధిక దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తారాని అభిప్రాయపడ్డారు. దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. తల్లికి వందనం కార్యక్రమంలో బాగంగా మన తల్లి మరియు ఆత్మీయుల పేరు మీద మొక్కలు నాటి చెట్లుగా ఎదిగేంత వరకు కృషి చేయాలని సూచించారు.

బీజేపీ అధ్వర్యంలో ఇంతటి మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ



బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా అవి చెట్లుగా ఎదిగేంత వరకు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కూడా గోపాల్ రెడ్డి సూచించారు. అటవీ సంపద పెంచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, మొయినాబాద్ మున్సిపల్, రూరల్ అధ్యక్షులు మదాపురం శ్రీకాంత్, దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అప్పొజిగూడ మాజీ సర్పంచ్ రాజు, వడ్ల కృష్ణ చారి,మహేందర్, శాంతియువజన సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్, ప్రశాంత్ గౌడ్, జల్లెల రవి, నూనె మురళి, రాజు, మండల కార్యదర్శి విక్రమ్ రెడ్డి, విలేజ్ అధ్యక్షుడు యాదగిరి, మహేష్ చారి,మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం..

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కర్ణ కుమార్

**ఎల్ బి నగర్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో గల అన్ని కోర్ట్ ప్రాంగణాలలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కర్ణ కుమార్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోక్ అదాలత్ లలో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీస్ కూడా తిరిగి పొందొచ్చని చెప్పారు. తమ కేసులను ఆస్తి పరమైన కేసులు, కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ మధ్యవర్తిత్వం ఒక మంచి వేదికని చెప్పారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరువర్గాలు గెలిచినట్టేనన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ




కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్ట్ ప్రాంగణాలలో 22 లోక్ అదాలత్ బెంచిలు ఏర్పాటు చేశామని ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు ,సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కన్స్యూమర్ కోర్టు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకొన్నారని చెప్పారు. ఈ లోక్ అదాలత్ నిర్వహించుటలో పోలీస్, ఇన్సూరెన్స్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పానెల్ అడ్వొకేట్స్ డిఎల్ఎస్ఏ సిబ్బంది తమవంతు సహాయసహకారాలను అందించారని కక్షిదారులు సంతోషం వ్యక్త పరిచారు.

జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కక్షిదారులకు ఉచితంగా భోజనాన్ని అందించింది. ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదభీమా కేసులు, బ్యాంకు రికవరీ, ప్రీటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 2,05,000 పై చిలుకు కేసులు పరిష్కరించబడ్డాయి. అన్ని కేసులలో కలిపి రూ. 5,24,82,919/- రూపాయల వరకు నష్ట పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగింది.

# సానేం శ్రీనివాస్ గౌడ్‌కు టిపిసిసి కీలక బాధ్యత

### - సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వచనాలు

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని గణేష్‌నగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు సానేం శ్రీనివాస్ గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... సానేం శ్రీనివాస్ గౌడ్ లాంటి నిబద్ధతగల నాయకులు పార్టీకి ఆశాజనక శక్తిగా నిలుస్తారని అన్నారు. ఆయన సేవలు పార్టీకి ఎంతో ఉపయోగపడతాయని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవుతూ పార్టీని బలపరచే దిశగా ఆయన ముందుకు సాగాలని సీఎం ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సానేం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, పార్టీ కార్యాచరణలో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. రాజేంద్రనగర్ సహా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.6.92 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8, 9, 10, 11 వార్డుల్లో రూ. 6.92 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రోడ్డు వైడెనింగ్ పనులకు ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. అహర్నిశలు కృషి చేస్తూ, ప్రతి మున్సిపాలిటీలోనూ, డివిజన్‌లో అవసరమైన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని చెప్పారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజం కోసం కృషి

**- బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి**



**మోత్కూరు, జూన్ 14(వార్త వేదిక సూర్య):** సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమం తమ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని ఆ సంఘం జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. శనివారం నాడు ఎమ్మార్పీఎస్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల సమావేశం మోత్కూరులో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ళ శ్రీరాములు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజానికి ధక్కవల్సిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారానే సాధించామని చెప్పారు. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలన్నారు. సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలన్నారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమైందని, తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్నారు. ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని గుర్తు చేశారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించేవరకు ఏ ఉద్యమాలు నిలబడలేకపోయాయని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని మహేందర్ మాదిగ అన్నారు. పేద వర్గాల సమస్య పరిష్కారమే ధ్యేయంగా త్వరలో ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జూలై 7 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాదిగలకు, మాదిగ ఉప కులాలకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అడ్డగూడూరు మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ అధికార ప్రతినిధి నరేష్ మాదిగ, మోత్కూరుఅధ్యక్షులు గజ్జెల్లి వినోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల సీనియర్ నాయకులు కందుకూరి ప్రకాష్ మాదిగ ,సుంకిశాల యాదగిరి మాదిగ , వస్తుపుల కృష్ణ మాదిగ ,వడ్డేపల్లి జగన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**కరెంటోళ్ళ వేధింపులు ఆపాలి : రజకుల సమస్యలపై 17న ఇందిరాపార్క్ ముందు జరిగే మహాధర్నా జయప్రదం చేయండి**





**రామన్నపేట, జూన్ 14(వార్త వేదిక సూర్య):** రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ కరెంట్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపలని రజాకాల సమస్యలు పరిష్కారంకై 17 న జరిగే ఇందిరా పార్కు ముందు ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షుడు కొండూరి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రహదారి భవనం ముందు మండల రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులతో కలసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా రజక వృత్తిదారులకు జి.వొ 2ప్రకారం 250యూనిట్లు ఉచిత కరెంటు పథకంతో కనెక్షన్ ఇచ్చి విద్యుత్ శాఖకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటంతో కరెంటోళ్ళు రజక వృత్తిదారులను వేధింపులకు గురించేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల తీగలు కట్ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మోడరన్ దొబీ ఘాట్ నిర్మించి పెండింగ్లో ఉన్న రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని జరిగే మహా ధర్నాకు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, బోనగిరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అక్కెనపల్లి లింగయ్య, మంద్ర మల్లేష్, భూపాల్, గోలి స్వామి, భాతారాజు దుర్గయ్య, నెమనంది అంజయ్య, దావనూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల పోరాట చిహ్నం చేగువేరా



**రామన్నపేట,జూన్ 14(వార్త వేదిక సూర్య):** గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజల కోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా అని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్ అన్నారు. శనివారం చేగువేర జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ చేగువేరా మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి,ఆ పేరు ఒక నినాదం. అయన జీవితం ఒక పాఠం అని కొనియాడారు.

అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, 1928లో జన్మించిన ఆయన యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిద్యం అసమానతలను చూసి చలించిపోయాడని ఆ అనుభవాలే ఆయనలో విప్లవ భావాలను రగిలించాయని తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో పెడల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొని 1959లో క్యూబాలో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థాపనకు దారి తీసేలా చేగువేరా కృషి చేశారని చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాల్లో విప్లవాలను ప్రేరేపించి ప్రపంచ వ్యాప్తంగా ఒక విప్లవ చిహ్నంగా మారాడని అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూ అనేక దేశాలలో యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, వేముల సైదులు,గొరిగె సోములు,మునుకుంట్ల లెనిన్, రషీద్,పులి బిక్షం, శానగొండ వెంకటేశ్వర్లు, గంటేపాక శివకుమార్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రాము, గోగు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత నేతన్నకు భరోసా వెంటనే అమలు చేయాలి

**చేనేత కార్మిక సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు**





**మోత్కూరు, జూన్ 14(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత నేతన్న"కు భరోసా వెంటనే అమలు చేసి, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో నిర్వహించిన గ్రామ చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించారు. చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని, ప్రతిభను దేశ, విదేశీయులు కొనియాడుతున్నా.. వారి జీవన స్థితిగతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలడుగు చేనేత సహాకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతకింది సోమరాజు, గ్రామ చేనేత కార్మిక సంఘం నాయకులు వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, జెల్ల వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట కోర్టులో 382 కేసులు పరిష్కారం

**- లోక్ అధాలత్‌ను వినియోగించుకున్న కక్షిదారులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,**
**రామన్నపేట, జూన్ 14(వార్త వేదిక సూర్య):** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 382 కేసులకు పరిష్కారం లభించాయి. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు కలిసి కోర్టు హాల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు.

రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 295, ప్రీ లిటికేషన్ కేసులు 02, ఎక్సైజ్ కేసులు 24, ఇతర కేసులు 85 కేసులు పరిష్కరించుకున్నారు.

అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గోపాల్ రెడ్డి

**రామన్నపేట, జూన్ 14(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి స్వామి(వాటర్ ప్లాంట్) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి శనివారం స్వామి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ ,మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ నెంబర్ నాగాటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివకుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ, చల్లా ఆనంద్, చల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.









## ఎంపవర్‌మెంట్ బోర్డ్ రాష్ట్ర అధ్యక్షుడిగా దోర్నాల సత్యం నియామకం



**భూదాన్ పోచంపల్లి, జూన్ 14(వార్త వేదిక సూర్య):** సోషల్ జస్టిస్ అండ్ ఉమన్ ఎంపవర్ మెంట్ బోర్డ్ రాష్ట్ర అధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లికి చెందిన దోర్నాల సత్యం నియామకం అయ్యారు . ఈ మేరకు బోర్డ్ డైరెక్టర్ జనరల్ ఆనంద్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన డైరెక్టర్ జనరల్ ఆనంద్, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక

**భూదాన్ పోచంపల్లి, జూన్ 14(వార్త వేదిక సూర్య):** క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి 19 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈనెల 17న ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . క్రీడల్లో పాల్గొనేవారు 1 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన వారై , మూడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. బోనఫైడ్, మూడు పాస్ ఫోటోలు, తెచ్చుకోవాలని , అనారోగ్యంగా ఉన్నవారు ఈ పోటీలు పాల్గొనకూడదని తెలిపారు . 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్ , స్టాండింగ్ బ్రాడ్ జంప్ , 800 మీటర్ల రన్నింగ్, 6X10 మీటర్లు షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అండ్ మెడికల్ టెస్ట్, ఈ పరీక్షలో నెగ్గిన వారికి జిల్లా స్థాయిలో నిర్వహించు పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న వారు ముందుగా d jss. telangana.gov.in ఆన్లైన్ నందు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , ఈనెల 15 లోపు రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ అని తెలిపారు.

## చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమీషనర్

**మోత్కూరు,జూన్ 14(వార్త వేదిక సూర్య):** తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించాలని మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ కోరారు. శనివారం నాడు మున్సిపాలిటీలలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో



భాగంగా మున్సిపల్ పరిధిలోని 6వ,వార్డులో తడి, పొడి ,హానికరమైన చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి ఆర్. పి.లు , పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**ఆత్మకూరు (ఎం), జూన్ 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వస్తుపుల ముత్తమ్మ కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారికి



అందజేశారు . కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి , సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి గునవేణి స్వామి యాదవ్ , సిపిఎం నాయకులు నాయిని రాంరెడ్డి , సంఘపాక స్వామి , నోముల మల్లయ్య గౌడ్ , నాయిని యాదిరెడ్డి , జమ్ముల శ్రీనివాస్ రెడ్డి , నాయిని కృష్ణారెడ్డి , కొమ్ము ఎల్లయ్య , నాయిని రాజిరెడ్డి , హమీద్ , కానుకుంట్ల నర్సయ్య , హైమద్ , లోడి గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 12/06/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 49,88,217/-**

**శ్రీ స్వామి వారికి 2500 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,25,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,48,250/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 11,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,36,900/- |
| వ్రతాలు | - | 2,58,400/- |
| వాహన పూజలు | - | 19,200/- |
| VIP దర్శనం | - | 8,10,000/- |
| ప్రచారశాఖ | - | 25,600/- |
| పాతగుట్ట | - | 72,590/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 5,72,500/- |
| యాదఋషి నిలయం | - | 1,41,600/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,05,916/- |
| శివాలయం | - | 14,000/- |
| శాశ్వత పూజలు | - | 5,000/- |
| పుష్కరిణి | - | 1,000/- |
| ప్రసాదవిక్రయం | - | 16,00,780/- |
| లాకర్స్ | - | 440/- |
| అన్నదానం | - | 1,16,829/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 5,22,312/- |
| ఇతరములు | - | Nill |












## పల్లెర్లలో ప్రైవేట్ స్కూల్
# యాజమాన్యాలకు వినతి
### మా ఊరికి మీ స్కూల్ వాహనాలు రావద్దు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు

**ఆత్మకూరు (ఎం), జూన్ 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో పలుచోట్ల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు వినతి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఇలా రాసి ఉంది మా పల్లెర్ల గ్రామానికి ప్రైవేట్ స్కూల్ వాహనాలు రావద్దు అని పల్లెర్ల గ్రామస్తులు మరియు గవర్నమెంట్ స్కూల్ ఉపాధ్యాయులు తీర్మానం చేయడం జరిగింది. కావున మీ వాహనాలు రాకుంటే మా పిల్లన్ని ఎవరు మీ బడికి పంపరు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు దయచేసి అర్థం చేసుకోండి మా ఊరిలో ప్రభుత్వ బడులను బ్రతకనివ్వండి అని ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అని పల్లెర్ల గ్రామస్తులు,ఉపాధ్యాయులు వేడుకున్నారు.

## నరేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం
# అందజేసిన కేఎచ్ఆర్ ఫౌండేషన్

**ఆత్మకూరు (ఎం), జూన్ 14 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో యువకుడు ఆవనగంటి నరేష్ అకస్మిత అకాల మరణం చెందారు,వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్



అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో 10000 రూపాయలు ఆర్థిక సాయం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎరుకల స్వామి గౌడ్ గడ్డం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి ఘనగాని శ్రీనివాస్ నాయకులు నెమ్మాని బిక్షం భాషబోయిన యాద మల్లయ్య పాండు నరేష్ శంకరయ్య బుగ్గయ్య బూరుగు భాషయ్య నగ్రముల నరసయ్య జంజీరాల సోమయ్య ఆవనగంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ భువనగిరి డివిజన్ చైర్మెన్ సద్ది వెంకట్ రెడ్డికి
# గవర్నర్ చేతుల మీదుగా అవార్డు పట్ల హర్షం

**మోత్కూరు, జూన్ 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలో అధిక రక్తం సేకరించి, బ్లడ్ బ్యాంక్ కు అందిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకు నిరంతరం సేవే లక్ష్యంగా పనిచేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ భువనగిరి డివిజన్ చైర్మన్



సద్ది వెంకట్ రెడ్డి కి శనివారం నాడు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ భువనగిరి డివిజన్ చైర్మన్ వెంకట్ రెడ్డికి అవార్డు రావడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహ్మా రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు పన్నాల శ్రీనివాస్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

# విమాన ప్రమాద కుటుంబాలకు సంతాపం

**మోత్కూరు, జూన్ 14(వార్త వేదిక సూర్య):** గుజరాత్ రాజధాని అహ్మదబాధ్‌లో ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్. ఎస్.ఎస్.) మండల కమిటీ సంతాపం వ్యక్తం చేసింది.శనివారం నాడు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా (చెరువు కట్ట) వద్ద ప్లేకార్డు ప్రదర్శించి, క్రొవొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా



ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అహ్మదాబాద్ నుంచి లండన్ కు విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇటీవల విమానం కుప్పకూలి 290 మంది ఆకాల మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇవ్వడం తోపాటు ఆయా కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు మహమ్మద్ రఫీ, సంగిశెట్టి రూబెన్ , ఎం డి ఫిరోజ్, జినుకల మత్స్యగిరి, బోడ భాస్కర్, ధోర్ణం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తం సేకరించి ప్రజాసేవ చేస్తున్న మాతృదేవోభవ పితృదేవోభవ
# వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్‌కు ఆత్మీయ సన్మానం..

**మోత్కూరు, జూన్ 14(వార్త వేదిక సూర్య):** గత 7 సంవత్సరాలుగా యాదాద్రి జిల్లాలోని పలు గ్రామాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తాన్ని సేకరించి, బ్లడ్ బ్యాంక్ కు అందిస్తూ..ఆపదలో ఉన్నా ప్రజల ప్రాణాల కాపాడటానికి ప్రయత్నిస్తున్న తన సేవలను గుర్తించి నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రి, నల్లగొండ రక్త బ్లడ్ బ్యాంక్ లో ఆత్మీయ సన్మానం చేసినట్లు మాతృదేవోభవ, పితృదేవోభవ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్ తెలిపారు.

శనివారం నాడు ఆయన మోత్కూరు విలేకరులతో మాట్లాడుతూ రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించడానికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకుని ఒక నిండు ప్రాణాన్ని కాపాడే విధంగా చొరవ చూపాలని కోరారు. గత 7 సంవత్సరాలుగా యాదాద్రి జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహించి బ్లడ్ బ్యాంక్ అందించడంతోపాటు ప్రాణాప్రా య స్థితిలో



ఉన్న ప్రజలకు ప్రాణాలు కాపాడానని నవీన్ చెప్పారు. నవీన్ సేవలను గుర్తించి శనివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా తనను కామినేని ఆసుపత్రి, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సన్మానం చేయడం పట్ల నవీన్ హర్షం వ్యక్తం చేశారు.



## నాగోల్ డివిజన్ పరిధిలో పలు సమస్యలపై
# ఎమ్మెల్యేకి కాలనీల అసోసియేషన్ సభ్యుల వినతి
### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఓనర్స్ అసోసియేషన్ వారి భవనం చుట్టుపక్కల కాలనీ అసోసియేషన్ వారి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డికి విన్నపించారు. వారు మాట్లాడుతూ కొన్ని కాలనీ నందు డ్రైనేజ్ ఓవర్ ఫ్లో కావడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి అని, కావున డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.అలాగే రాత్రిపూట కొన్ని చిల్లర మూకలు రోడ్డుమీద గంజాయి సేవిస్తూ రోడ్డు మీద పోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. లక్కీ రెస్టారెంట్ వద్ద అక్రమ పార్కింగ్లు పెట్టి కాలనిలోకి రాకుండా ఇబ్బందుల గురిచేస్తున్నారు అని తెలిపారు.అలాగే మా ఒక్క కాలనీ అసోసియేషన్ భవనంలో నీటి కొరత ఉన్నది.దానికి ఒక బోరు ఇప్పించాలని కోరారు.అలాగే రాత్రిపూట పోలీసు బందోబస్తు పెంచాలని కోరారు.మరియు కొన్ని కాలనీలలో విద్యుత్ స్తంభాలు మరియు వొంగిపోవడం జరిగింది అని వాటిని సరిచేయాలని కోరారు.అలాగే 10 నూతన స్తంభాలు మంజూరు చేయాలని కోరారు.అలాగే పెరిగిన జనాభా నేపథ్యంలో గతంలో వేసిన మంచినీటి పైప్లైన్ స్థానంలో నూతన పైప్లైన్ ఏర్పాటు చేయాలని



కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు రోడ్ల మీద వ్యాపారం చేస్తూ తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు గురిచేస్తున్నారు అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు చెప్పిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి కాలనీల యందు గస్తీ పెంచుతామని తెలిపారు.అలాగే ట్రాఫిక్ విషయంలో అధికారులు పిలిపించి తగు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.మరియు నూతన డ్రైన్స్,మంచినీటి వ్యవస్థ మెరుగుపరచడం జరుగుతుంది తెలిపారు.అలాగే నూతన స్తంభాలు మరియు ఒంగిపోయిన స్తంభాలు మేరుగుపరుస్తామని అన్నారు.ఎవరు ఎలాంటి



ఆందోళనకు గురి కావొద్దు అని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బిఆర్ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి, కాలనీవాసులు యుగంధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,వెంకట రెడ్డి, వి.రవీందర్ రెడ్డి, శ్రీనివాసాచార్యులు, గోపాల్ రావు, శ్రీనివాసరావు, సుదీర్ రెడ్డి, బీమిడి వెంకట్ రెడ్డి, కర్రీ సూర్య ప్రకాష్, అరవింద్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, శ్రీనివాస్ రావు, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా
# అందె లక్ష్మణ్‌రావు నియామకం

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, సుదీర్ఘకాలం ప్రజాసేవకు అంకితమైన సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావును బీఆర్ఎస్ పార్టీ మణికొండ ఉపాధ్యక్షుడిగా నియమించింది. గత 50 సంవత్సరాలుగా రాజకీయ జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన ఆయన, తొలి, మలి తెలంగాణ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు.



ఈ నియామకం రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మార్గదర్శకత్వంలో జరిగింది. పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లొల్ల కార్తీక్ రెడ్డి, స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ సంయుక్తంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అందె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, పార్టీ తనకు అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత గురుతరమైనదిగా భావిస్తున్నానని తెలిపారు. గులాబీ దళ సైనికునిగా, పార్టీ విధేయునిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ, మణికొండ ప్రాంతంలో నాయకులు, కార్యకర్తల మధ్య అనుసంధానకర్తగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఆలోచనాత్మక మార్గదర్శిగా నిలుస్తానని కూడా ఆయన పేర్కొన్నారు.



# పేదలకు ఉచితంగా విద్యను అందించడం మహాద్భుతం
### చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్

**మొయినాబాద్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
అనాదలైన పిల్లలనుమంచి మార్గనిర్దేశకులుగా తీర్చిదిద్దేందుకు ఉచితంగా విద్యను అందించడం మహా అద్భుతమని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకులు సీఎస్. రంగరాజన్ లక్ష్యసాధన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారి వెంట శ్రీ చిలుకూరు వెంకటేశ్వరస్వామివారి దివ్యమైన ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.

మొయినాబాద్ పురపాలక పరిధిలోని చిలుకూరు సమీపంలో లక్ష్యసాధన ఫౌండేషన్ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల 12 తేదిన జరిగే వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞారాజు శనివారం ఆలయంలో రంగరాజన్ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ అనాదలైన పిల్లలను అక్కున చేర్చుకొని వారి ప్రతిభకు తగ్గట్టు ఉచితంగా విద్యను అందించడం ఎంతో మంచి నిర్ణయమని కొనియాడారు. వచ్చే నెల జరగబోయే వార్షికోత్సవ వేడుకల్లో తప్పకుండా పాల్గొంటానని రంగరాజన్ చెప్పినట్లు ఫౌండర్ ప్రజ్ఞారాజు పేర్కొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో
# హెడ్ కానిస్టేబుల్ విజయ్ మృతి
### కుటుంబానికి రూ. 15 లక్షల ఆర్థిక సహాయం

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి.విజయ్ 2025 మే 24న విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన పాట్రోలింగ్ మొబైల్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.
విజయ్ కుటుంబానికి అండగా నిలిచేందుకు శంషాబాద్ జోన్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి మొత్తం రూ. 15 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని శంషాబాద్ డీసీపీ రాజేష్ చేతుల మీదుగా విజయ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచంద్ర, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీ నారాయణ, శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, ఆర్‌జీఐ ఇన్‌స్పెక్టర్ బాలరాజు, ఆర్‌జీఐ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సహాయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# విరబూసిన బ్రహ్మకమలం

**ఎల్ బి నగర్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ నందు సూదం పద్మ సాగర్ గారి



ఇంట్లో ఈ రోజు రెండు బ్రహ్మకమలాలు వీరబుయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేట మా ఇంట్లో దాదాపు ఆరు బ్రహ్మకమలాలు పూస్తాయి అని తెలిపారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి..
# ఎన్నికల్లో పోటి చేయాలి
### మొయినాబాద్ మండల బీజేవైఎం నాయకుడు విజయగౌడ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ, 14 జూన్ (వార్త వేదిక సూర్య):**
యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి రాజకీయాల్లోకి వచ్చి... వచ్చే ప్రతి ఎన్నికల్లో పోటి చేసి సమాజాభృద్ధికి పాటుపడాలని మొయినాబాద్ మండల బీజేవైఎం నాయకుడు విజయగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేడు రాజకీ యాలు భ్రష్టుపట్టాయని అభివృద్ధి పట్ల ఎవరూ కూడా ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. మొత్తం కల్తీ రాజకీయాలు తయారయ్యాయని పుటకో పార్టీలు మారుతూ ప్రజల విశ్వాసాలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. అందుకే యువత రాజకీయాల్లోకి వచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాల్ ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గోని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కూడా పనిచేయాలని చెప్పారు. దేశాభివృద్ధికి యువతే కీలకమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాజకీయాల్లోకి రావాలని మరోసారి విజయౌడ్ పిలుపునిచ్చారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY











### హైవేల పైన దాబాలు, హెూటల్స్‌లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి

# అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలి
- నేర నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- హైవే పై హెూటల్స్, దాబాలు వద్ద ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):** జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్లలో అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదాల నివారణ, నేర నియంత్రణకు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ అన్నారు.
జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో హైవే పైన ఉన్న హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో హైవే పైన ఉన్నటువంటి అన్ని దాబాలు, హెూటల్స్‌లో వారికి ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని మాట్లాడుతూ..ప్రతి హెూటల్, దాబాలో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే హెూటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హెూటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు సంబంధిత హెూటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోని, వాహనదారులకు తగు సూచనలు తెలియజేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహనదారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ కు ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. దాబాలు, హెూటల్స్‌లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి హెూటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్ధాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్బి సీఐ రాము, యస్.ఐ సైదులు, హెూటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



### వి.వి.రామారావు పార్థివ దేహానికి నివాళులర్పించిన

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూన్ 14(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ వి వి రామారావు మరణించిన విషయం తెలుసుకొని శనివారం నాడు హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వి వి రామరావు గారి పార్థివ దేహానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి దేవరకొండ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీరాందాస్ లక్ష్మమ్మ కృష్ణయ్య మాజీ దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ ఓడిస్తే దేవేందర్ నాయక్ నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రామారావు భౌతిక దేహానికి నివాళులర్పించిన పీసీసీ సభ్యులు

## పిఏసిఎస్ ఛైర్మన్ డా.దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ. జూన్ 14(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది రామారావు మరణాన్ని చింతిస్తూ, హైదరాబాదులోని నాగోల్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన పీసీసీ సభ్యులు, పిఏసిఎస్ ఛైర్మన్ డాక్టర్. దూదిపాల వేణుధర్ రెడ్డి , దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు నీలా హరిబాబు రామారావు గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామారావు సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



### కేతావత్ హన్నని పరామర్శించిన మాజీ దేవరకొండ

## శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ. జూన్ 14(వార్త వేదిక సూర్య):** కేతావత్ హన్న అనారోగ్యంతో హైదరాబాద్ లోని లైఫ్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.శనివారం హైదరాబాద్ లోని లైఫ్ కేర్ హాస్పిటల్ లో హన్న ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ



శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ కేతావత్ నెహ్రూ,తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూన్ 14(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నాగోల్ లో



రామారావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు గారి అకాల మరణం తీరని లోటు అని ఆయన అన్నారు. రామారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి, నాయిని సుదీర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):**
ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాట్ల విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికలు ఉండగా, ప్రస్తుతం 32 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని,ఈనెల 16 న మరో 62 రైతు వేదికలలో వీడియో



కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు ,అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు ,కొబ్బరి ఆకులు,పూలతో అలంకరించాలని చెప్పారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ,మండల విద్యాధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు,ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. "రైతు నేస్తం" కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆహ్వానించాలని చెప్పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులకు ఆహ్వానం

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కా రాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని,ఈ అవార్డులను 1954 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. కళలు, సాహిత్యం ,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు. జాతి, వృత్తి, లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని,



2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. నామినేషన్లను జూలై 31, 2025 లోగా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో, గరిష్టంగా 800 పదాలకు మించకుండా వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు.
అవార్డ్‌కు ప్రతిపాదిస్తున్న వ్యక్తి యొక్క విశిష్టమైన మరియు అత్యుత్తమ సేవ/కృషిని స్పష్టంగా తెలియజేయాలని, ఆన్‌లైన్లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https://awards.gov.in పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని, అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్‌సైట్: https://padmaawards.gov.inలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ల ఖరారు సమయంలో ప్రతిపాదిత వ్యక్తులు జీవితకాలం పాటు చేసిన కృషికి అత్యంత ప్రశంసనీయులని నిర్ధారించే అంశాలు,సమాజానికి వారి సేవ మరియు సాధనలలోని గొప్పతనం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పద్మ అవార్డు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినందున రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో లేదా వారి సంబంధిత రంగంలో ఇప్పటికే ఏదైనా అవార్డు పొందిన వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని, సమాజంలోని బలహీన వర్గాలైన మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగులు మొదలైన వారిలో ప్రతిభావంతులను గుర్తించడానికి ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు , ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు.జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత , విశిష్ట సేవలు అందించిన వారు జూలై 31 ,2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు ,షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగుల లో ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.






## లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవు

**జులై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం అవుదాం**

**కామ్రేడ్ భూపాల్, తుమ్మల వీరారెడ్డి పిలుపు**

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు మోడీ ప్రభుత్వం పై కార్మికవర్గం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ పిలుపునిచ్చారు .శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జరిగింది .ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటు వంటి 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించారు. సమ్మె జయప్రదానికి జిల్లాలో జూన్ 15 నుండి 20 వరకు యూనియన్ జనరల్ బాడీ లు జరపాలని ,జూన్ 20 నుండి 24 వరకు యాజమాన్యాలకు ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు అందజేయాలని జూన్ 25 నుండి 30 వరకు నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశాలు నిర్వహించి కార్మికుల్లో సమ్మె స్ఫూర్తిని పెంచాలని అన్నారు. జూలై మొదటి వారంలో జూలై 9 సమ్మె జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ బైక్ ర్యాలీలు జరిపి జూలై 9న ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జిల్లా మండల పట్టణ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జరుపాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికారు మల్లేష్, ప్రమీల, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం,అవుత సైదులు, సహాయ కార్యదర్శిలు దండెం పల్లి సత్తయ్య,మల్లు గౌతమ్ రెడ్డి,చింతపల్లి బయన్న,నల్లా వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, పెంజర్ల సైదులు, వెంకటేశ్వర్లు, నగేష్, దయానంద, దనంజయ్ పాల్గొన్నారు.

## గోడ ప్రతి ఆవిష్కరణ

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, చర్లపల్లి,నల్లగొండ కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23



తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న కోర్సులు - బీఎస్సీ ( బిజెడ్సి, ఎంజెడ్సి,ఎంపీసీ,ఎంపీసీఎస్, ఎంఎస్సీఎస్, ఏంఎస్డిఎస్), బీకాం (బిఏ, సీఏ), బిఏ( హెచ్ఈపి).దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం ( గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1,50,000/రూ.లోపు పట్టణ ప్రాంతాలకు చెందిన వారు 2 లక్షల రూపాయల లోపు ఉండాలి.) ఈ దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో ఎస్పీ రాజ్ కుమార్ (ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ నల్లగొండ ), కళాశాల ప్రిన్సిపాల్ డా. పవిత్ర వాణికర్ష మరియు కళాశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






గవర్నర్ చేతుల మీద ఉత్తమ రక్తదాత అవార్డు అందుకుంటున్న దివిస్ అధికారి కిషోర్

## రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న దివిస్ పరిశ్రమ

**చౌటుప్పల్, జూన్ 14(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని దివిస్ పరిశ్రమ యాజమాన్యం 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు అందుకుందని పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ రావు తెలిపారు. ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో గత పది సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి అత్యధికంగా బ్లడ్ యూనిట్స్ ను అందించినందుకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత అవార్డును దివిస్ అధికారి కిషోర్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోలీ అమరేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మాచర్ల చిరంజీవి జన్మదిన వేడుకలకు శుభాకాంక్షలు

**మైలర్‌దేవ్‌పల్లి, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు మాచర్ల చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి




టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ తన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పార్టీ సేవలకు చిరంజీవి చేసిన అంకితభావాన్ని వెంకటేష్ కొనియాడారు. చిరంజీవి మరింత ఉన్నత స్థాయి ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ శుభాకాంక్షల కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, రాజేష్ యాదవ్, ఎడ్లక్కాడి సూర్యం, జగదీష్, వెంకటరమణ, ప్రదీప్, ఉప్పల్ శ్రీనివాస్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, సునీల్, జనార్ధన్, మల్లేష్, రవి, బొంబాయి ప్రవీణ్, సన్నీ, రమేష్, రిషి తదితరులు పాల్గొన్నారు. వారందరూ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, 14 జూన్ (వార్త వేదిక సూర్య):** వెస్ట్ మారేడ్పల్లి గ్రీన్ ట్రెండ్స్ పరిధిలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ పనులను శనివారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పరిశీలించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా



పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్‌కు గురైన బాలుడిని కాపాడినందుకు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు

**నల్లగొండ,జూన్ 14(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం కిడ్నాప్ కు గురైన 20 నెలల బాలుడి సంఘటనలో తక్షణమే స్పందించి, కాపాడి తల్లితండ్రులకు అప్పగించినందుకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ని బాలుడి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు.. కలిసి పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.








# భువనగిరిలో శ్రీ వందన స్వాగత్ గ్రాండ్ హోటల్ ప్రారంభం

### ప్రారంభించిన మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తి

**భువనగిరి,జూన్ 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం నాడు శ్రీ వందన ఫ్యామిలీ గ్రాండ్ రెస్టారెంట్ హోటల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్, హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సత్య వెంకట్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. హోటల్ రంగంలో వినియోగదారుల నుండి ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ వందన హోటల్స్ గ్రూప్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ఎదురుగా తన రెండో బ్రాంచ్ ప్రారంభించారు. హోటల్ రంగంలో 12 ఏళ్ల దీర్ఘ అనుభవం కలిగిన మేనేజింగ్ డైరెక్టర్ పాటి మహిపాల్ రెడ్డి ప్రజలకు శ్రీ వందన హోటల్



బ్రాంచ్ ఏర్పాటుచేసి ప్రజలకు రుచికరమైన ఆహార పదార్థాలను అందజేయడం ఆనందదాయకమన్నారు. రుచికరమైన ఎన్నో రకాల వంటలు చైనీస్ రాజస్థాన్ నార్త్ సౌత్ ఇండియన్ వంటలు చికెన్ మటన్ ఫాలోవ తలకాయ పాయ వెజ్ బిర్యానీ మటన్ బిర్యానీ ఫ్రాన్స్ సీ ఫుడ్ అన్ని రకాల రుచికరమైన వంటలతో అందిస్తున్నారు వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలను పాటించి లాబాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో సేవలం దించాలని హోటల్ రంగంలో శ్రీ వందన యాదాద్రి భువనగిరి జిల్లా కు మంచి గుర్తింపు పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి నరేందర్ రెడ్డి రాజు గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోర్టు కేసులలో రాజీమార్గమే రాజ మార్గం

### -జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి

**చౌటుప్పల్, జూన్ 14(వార్త వేదిక సూర్య):** కోర్టు కేసులలో కక్షిదారులు రాజీమార్గంలో పరిష్కరించుకోవడమే రాజమార్గమని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 2,842 వివిధ రకాల కేసులు పరిష్కారం అయ్యాయి.

ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి మాట్లాడుతూ కేసులు పరిష్కారం చేసుకోవడం ద్వారా సమయం, డబ్బులు ఆదా అవుతాయని, ప్రశాంతత జీవనానికి అనువుగా ఉంటుందని అన్నారు.

పెద్ద మొత్తంలో కేసుల పరిష్కారం కావడానికి న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది, ముఖ్యంగా కక్షిదారుల సహకారంతో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి అల్లి స్వాతి, స్పోర్ట్స్ అండ్ కౌన్సిలర్




సెక్రటరీ దేశ గోని శ్రీశైలం యాదవ్, కోశాధికారి జల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, ఏపీపీ ఎస్ కే కాజా, ఏజీపి మక్తాల నరసింహ, మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు తాడూరి పరమేష్, ముత్యాల సత్తిరెడ్డి, పాల పరమేష్, జపాల శ్రీశైలం, మేడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం నిర్మించుకుందాం... కార్మిక ఉద్యమాన్ని కాపాడుకుందాం..

### - గోశిక కరుణాకర్ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

**నల్లగొండ, జూన్ 14(వార్త వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మి కోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యలపై అహర్నిశలు శ్రమించి, ప్రజా ఉద్యమంలో పెనవేసుకున్న జీవిత ప్రస్థానంలో తుది శ్వాస వరకు కొనసాగి కామ్రేడ్ గోపి భౌతికంగా దూరమయ్యారని అన్నారు. గోపి స్మారకార్థం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం హాల్‌ను భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించటానికి, అన్ని తరగతుల ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపకల్పన చేస్తున్నామని, మంగళవారం రోజున సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ కమిటీ సమావేశంలో గోశిక కరుణాకర్ మాట్లాడారు. సిపిఎం పార్టీ ఒకవైపు ప్రజా పోరాటాలు చేస్తూనే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాదరణ పొందుతుందని అన్నారు. రాజకీయ విలువల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రాజకీయాలను మతాన్ని మిళితం చేస్తూ విభజన




రాజకీయాలు చేయడం, దేశ పురోగమనానికి ఆటంకంగా మారుతున్నది. నానాటికి పెరుగుతున్న దారిద్యం, దోపిడి, నిరుద్యోగం, విష సంస్కృతి, అత్యాచారాలు, దేశంలో రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. కార్మిక, కర్షక ప్రజా ఉద్యమ నాయకుడు అమర జీవిత గోపి విజ్ఞాన కేంద్రం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటును




అందించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రం కమిటీ విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బాత రాజు దశరథ, ఉష్కాగుల శ్రీను, కందగట్ల ఆనంద్, భావనలపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశం, చికూరు ఈ దయ, సిలువేరు జంగయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నారాయణ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

- విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్

**చౌటుప్పల్,జూన్ 14(వార్త వేదిక సూర్య):** ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోనినారాయణ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని, సెలవు రోజుల్లో స్కూలు నడుపుతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేయగా పోలీస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండా నారాయణ స్కూల్లో నడుపుతున్నారని, విద్యా వ్యాపారాన్ని కొనసాగు తున్నారని, సెలవు రోజుల్లో పాఠశాలను నడుపుతున్నారని, విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవా లని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని,విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా



అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ మండల నాయకులు నూనె రాము ,బక్క నందు ,రాకేష్,బన్నీ, జయంత్ ,సిద్దు ,ప్రశాంత్,శివ ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు





# 'సౌండ్ అఫ్ లవ్' సాంగ్

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు సినిమాపై అంచనాలను పెంచాయి. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఫస్ట్ సింగిల్ "సౌండ్ ఆఫ్ లవ్" విడుదలతో మేకర్స్ మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. జస్టిన్ ప్రభాకరన్ "సౌండ్ ఆఫ్ లవ్"ని మనసుని కదిలించే సాంగ్ గా కంపోజ్ చేశారు. అన్నీ సహజమైన శబ్దాలతో ఈ సాంగ్ ని కంపోజ్ చేయడం విశేషం. గొప్ప ఆర్కెస్ట్రేషన్ తో ఈ పాట క్లాసిక్ రొమాంటిక్ మ్యూజిక్ ఎసెన్స్ ని అందించింది. 'సౌండ్ ఆఫ్ లవ్' కు రెహ్మాన్ పొయిటిక్ సాహిత్యం ఆకట్టుకుంది. ఎస్పీబీ చరణ్, షాషా తిరుపతి వాయిస్ లు మ్యాజికల్ గా వున్నాయి. విజువల్ గా పాట అద్భుతంగా వుంది. నరేష్ అగస్త్య, రబియా ఖటూన్ కెమిస్ట్రీ హార్ట్ ఫుల్ గా వుంది. మోహన కృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' మేకర్స్ ఈ చిత్రాన్ని త్వరలో థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

# కొరటాల 'దేవర 2'

రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా మూవీ RRR'. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. ఇండియన్ సినిమాకు తొలి ఆస్కార్‌ని అందించి ప్రపంచ యవనికపై ఇండియా గొప్పదనాన్ని సగర్వంగా చాటి చిరత్ర సృష్టించింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు వరల్డ్ వైడ్‌గా పాపులారిటీ దక్కిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత ఏర్పడిన క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని ఎన్టీఆర్, చరణ్ సినిమాలు ఎంచుకుంటున్నారు. చరణ్ –గేమ్ ఛేంజర్ చేస్తే, ఎన్టీఆర్ 'దేవర' చేయడం తెలిసిందే. ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో ఎన్టీఆర్ ఫుల్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'లో నటిస్తున్న ఎన్టీఆర్ దీని షూటింగ్ పూర్తయి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతుండటంతో ప్రశాంత్ నీల్ సినిమాని పట్టాలెక్కిం చాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా నడుస్తోంది. ఈ మూవీని 2026లో ప్రేక్షకుల ముందుకు భారీ స్థాయిలో తీసుకురాబోతున్నారు. దీని తరువాత –జైలర్– ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఓ భారీ సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం –జైలర్ 2– పనుల్లో బిజీగా ఉన్న నెల్సన్ ఈ ప్రాజెక్ట్ తరువాత ఎన్టీఆర్ తో చేయబోయే మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు. దీని తరువాత అంటే 2028లో త్రివిక్రమ్‌తో చేయబోతున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా ఉంటుంది.



ఇలా 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ బిజీగా గడిపేయబోతున్నాడు. కొరటాల శివ 'దేవర 2' పరిస్థితేంటనే టాక్ వినిపిస్తోంది. 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ డైరీ ఖాళీ లేకపోవడంతో ఇప్పట్లో కొరటాల శివ దేవర 2 పట్టాలెక్కడం కష్టమనే వాదన వినిపిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ల మధ్య ఎన్టీఆర్‌కు దేవర2 కోసం డేట్స్ కేటాయించే పరిస్థితి లేదు.

# పక్కింటి అమ్మాయిలా..

పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జోరుగా జరుగుతోంది. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె క్యారెక్టర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పక్కింటి అమ్మాయి తరహాలో ఆకట్టుకుంటుందని సమాచారం. అయితే జూన్ 14న శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఆ పోస్టర్‌లో ఆమె ఆరెంజ్ చుడిదార్ డ్రెస్‌లో, చేతిలో కాఫీ కప్ పట్టుకుని రిలాక్స్ అవుతున్న స్టైల్‌లో కనిపించింది. ఈ లుక్ ఫ్యాన్స్‌ను చాలా ఆకట్టుకుంది. అలాగే ఈ పోస్టర్‌తో శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుష్ అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉంటుందా అన్న ఆసక్తి పెరిగింది. పవన్ కళ్యాణ్‌తో ఆమె కెమిస్ట్రీ థియేటర్స్‌లో ఎలా ఉంటుంది అనే విషయంపై అందరూ ఎదురుచూస్తున్నారు. ఇక డీఎస్పీ సంగీతం, హరీష్ శంకర్ టేకింగ్ సినిమాకు బలాన్ని ఇస్తాయని టాక్. శ్రీలీల సెట్స్‌పై చాలా చురుకుగా ఉంటుందని టీం చెబుతోంది. టీం అందరితో కలిసిమెలిసి ఉంటూ, ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తుందని మెచ్చుకుంటున్నారు. ఆమె పనితనంతో దర్శకుడు, నిర్మాతల ప్రశంసలు పొందిందట. ఈ బర్త్‌డే సందర్భంగా శ్రీలీలకు టీమ్ ఈ విధంగా శుభాకాంక్షలు తెలిపింది. ఇక ఈమధ్య కాలంలో కాస్త స్లో అయినప్పటికీ ఈ సినిమా శ్రీలీల కెరీర్‌కి ఒక మంచి అవకాశమని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఆమెపై ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమా విజయవంతం అయితే, శ్రీలీలకి ఫాలోయింగ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. సినిమా రిలీజైన



తర్వాత ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో చూడాలి. మరోవైపు శ్రీలీల రవితేజ మాస్ జాతర సినిమాతో పాటు అఖిల్ తో లెనిన్ అనే సినిమాతో బిజీగా ఉంది.



# 'రా' కార్తీక్‌తో ఫైనల్

కింగ్ నాగార్జున సెంచరీ కొట్టేదెప్పుడా ? అని అక్కినేని అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. చిరంజీవి, బాలయ్య సెంచరీలు ఎప్పుడో కొట్టేసారు. దీంతో సీనియర్లలో వెనుకబడి నాగార్జున...వెంకటేష్ మాత్రమే. వెంకీకి ఇంకా సమయం పడుతుంది. కానీ నాగార్జున మాత్రం 100 చిత్రానికి చేరువలో ఉండటంతో ఆసక్తి రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆ ఛాన్స్ ఏ దర్శకుడు అందు కుంటాడు? అన్న దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది . ఈ నేపథ్యంలో చాలా మంది దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ లిస్ట్ లో తమిళ దర్శకుడు 'రా' కార్తిక్ కూడా వెలుగులోకి వచ్చాడు. అయితే దర్శకుడిగా అతడికి పెద్దగా అనుభవం లేకపోవడం...కేవలం ఒక్క సినిమా డైరెక్టర్ చేయడం..అదీ ఆశించిన ఫలితం లేకపోవడంతో? ఇతడికి నాగార్జున అవకాశం ఇవ్వడం కష్టమనుకున్నారంతా. కానీ సంగతేంటంటే కింగ్ రా కార్తిక్ నే తన 100వ సినిమా దర్శకుడిగా ఎంచుకున్నట్లు కాంపౌండ్ వర్గాల నుంచి తెలుస్తోంది. మిగతా దర్శకులందరి కథ కంటే కార్తీక్ కథ మాత్రమే నాగార్జునను మెప్పించిందని దీంతో ఆయన ఫైనల్ చేసినట్లు వినిపిస్తుంది. జూలైలో ఈ చిత్ర ప్రారంభోత్సవం ఉంటుందంటున్నారు. లాంచింగ్ కు మంచి మూహూర్తం తేదీ వెతికే పనిలోనూ పురోహితులు పడ్డట్లు సమాచారం. అయితే ఈసినిమా స్టోరీ లైన్ ఏంటి? అన్నది ఇంకా లీక్ అవ్వలేదు. ప్రస్తుతం నాగార్జున నటించిన 'కూలీ', 'కుబేర' చిత్రాలు రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఈ రెండు భారీ యాక్షన్ చిత్రాలే. రెండింటిలోనూ నాగ్ డిఫరెంట్ రోల్స్‌తో అలరించనున్నారు. హిట్ అయితే నాగార్జున ఇమేజ్ రెట్టింపు అవుతుంది.

# మీనాక్షి ఏంటి ఇలా?

ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న మీనాక్షి చౌదరి కెరీర్‌లో దూసుకు పోతుంది. గత ఏడాది ఈమె నుంచి పలు సినిమాలు వచ్చాయి. వాటిల్లో లక్కీ భాస్కర్ మినహా మరే సినిమాలు అంతగా ఆడలేదు. అందుకే ఈసారి కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈమె చేస్తున్న సినిమాలను చూస్తే పక్కా హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో కామెడీ యాంగిల్‌ను చూపించిన మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని గ్లామర్ షో పాత్రలను చేయడంతో పాటు, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నాగ చైతన్యకు జోడీగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక నవీన్ పొలిశెట్టి మోస్ట్ అవైటెడ్ ఎంటర్‌టైనర్ అనగనగ ఒక రాజు సినిమా సైతం ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలోనూ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు సినిమాలకు కమిట్ కావాలని ఈ అమ్మడు భావిస్తుంది. కానీ రెండు సినిమాలు మాత్రమే ఈ ఏడాదిలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాల సంఖ్య పెంచకుండా ఎక్కువ హిట్స్ కొట్టాలని ఈమె కోరుకుంటుంది. మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో ఈ మధ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గత ఏడాది నుంచి ఈమె ఫాలోవర్స్ సంఖ్య అత్యధికంగా పెరుగుతూ వస్తుంది. ఇన్‌స్టాలో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి వరుసగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా స్టిఫ్‌గా కనిపించిన ఈ అమ్మడు, ఇప్పుడు చాలా సన్నగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో మీనాక్షి చౌదరి కొంత బరువు తగ్గి ఉంటుందా అనే చర్చకు ఈ ఫోటోలు తెర తీశాయి. కెరీర్ ఆరంభంలో సన్నగా కనిపించిన మీనాక్షి చౌదరి మధ్యలో కాస్త బరువు పెరిగింది.



## విజయవంతంగా దూసుకుపోతోన్న

# 'డియర్ ఉమ'

సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా, రచయితగా చేసిన చిత్రం 'డియర్ ఉమ'. సమాజాన్ని మేల్కొపే ఓ కథతో సుమయా రెడ్డి చేసిన ఈ మొదటి ప్రయత్నం థియేటర్లో అందరినీ ఆకట్టుకుంది. మంచి సందేశాత్మక చిత్రంగా 'డియర్ ఉమ' నిలిచింది. నటిగా, నిర్మాతగా, కథా రచయితగా సుమయా రెడ్డికి మంచి పేరు వచ్చింది. థియేటర్లలో మంచి ఆదరణను దక్కించుకున్న ఈ చిత్రం ఇప్పుడు సన్ నెక్స్‌ట్ లో ప్రసారం అవుతోంది. ఈ చిత్రం ఓటీటీలో మరింత ఎక్కువగా ట్రెండ్ అవుతోంది. సుమయా రెడ్డి తన సొంత బ్యానర్ అయిన సుమ చిత్ర ఆర్ట్స్‌పై రచయిత, నిర్మాతగా 'డియర్ ఉమ' నిర్మించింది. ఆమె సరసన పృథ్వీ అంబర్ నటించారు. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇక ఈ మూవీకి సుయమా రెడ్డి స్క్రీన్ ప్లే, సంభాషణలు కూడా రాశారు.



కార్పొరేట్ రంగం, వైద్య రంగంలోని లోపాల్ని ఎత్తి చూపుతు తీసిన ఈ 'డియర్ ఉమ' ప్రస్తుతం అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సుమయా రెడ్డి నటన, ప్రజెన్స్, పృథ్వీ అంబర్ పోషించిన పాత్ర ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను మెప్పించాయి.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**